క్లుప్తంగా

డ్రెయినేజీ పూడిక తొలగింపు



బాన్సువాడ: పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు ముందు డ్రెయినేజీలో పూడిక పేరుకుపోవడంతో శనివారం ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ స్పందించి, మున్సిపల్ సిబ్బందితో తొలగించారు. డ్రెయినేజీ పూడిక నిండిపోవడంతో వర్షపు నీరు రోడ్డుపైకి రావడంతో వాహనదారులు ఇబ్బందులు పడేవారుది. దీంతో బాల్‌రాజ్ స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేయించి, పూడిక తొలంపు చర్యలు చేపట్టారు.

7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నస్రుల్లాబాద్: వచ్చే నెల 7న ఎమ్మార్పీఎస్ ఆవివర్భావ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కామారెడ్డి జిల్లా పర్యవేక్షకుడు మంథని సామ్యేల్ మాదిగ అన్నారు. మండలంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల ఉద్యమం మానవతా ఉద్యమం అన్నారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు కొత్తోల్ల యాదగిరి, మండల కన్వీనర్ టీకుర్ల సాయిలు, నాయకులు విజయ్, లావణ్య, పద్మ, శైలేఫ్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగులను, వృద్ధులను సంఘాలలో చేర్చుకోవాలి



రాజంపేట: దివ్యాంగులను, వృద్ధులను గ్రామ సంఘాలలో చేర్చకోవాలని రాజంపేట గ్రామ వినాయక సంఘంలో తీర్మానించినట్లు సీసీ శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో వినాయక గ్రామ సంఘ సభ్యులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రుణాల మంజూరు, రికవరీ గురించి చర్చించామన్నారు. సంఘంలో వందశాతం రుణాల అందజేత, రికవరీకి తోడ్పాటు అందించిన సంఘ అధ్యక్షురాలు సుతారి లక్ష్మి, కార్యదర్శి అప్పాల లక్ష్మిని అభినందించారు. వీవోఏలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యం రిజిస్ట్రేషన్ చేయించాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి): సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం ప్రతి ఒక్కరూ ఉద్యం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంఎస్‌ఎంఈ ర్యాంపు జిల్లా కో–ఆర్డినేటర్ రవికుమార్ అన్నారు. తాడ్వాయిలో శనివారం ఎంఎస్‌ఎంఈ ఆ ద్వర్యంలో ఉద్యం రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించారు. రానున్న రోజులలో ప్రభుత్వ పథకాలపై సబ్సిడీలు వర్తించాలంటే, బ్యాంకులలో ఖాతాలు తీయాలంటే తప్పనిసరిగా ఉద్యం రిజిస్ట్రేషన్ అవసరం ఉంటుందన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ఉచితంగా ఆన్‌లైన్‌లో చేయనున్నట్లు తెలిపారు. అలాగే కరోనా వ్యాధిపై అప్రమత్తగా ఉండాలని సూచించారు. మాస్కులను పంపిణీ చేశారు. ఆర్పీ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ నిధులతో సమస్యల పరిష్కారం



తాడ్వాయి(ఎల్లారెడ్డి): కలెక్టర్ నిధులతో తాడ్వాయి బాలికల గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అయినట్లు ప్రిన్సిపాల్ సురేఖ శనివారం తెలిపారు. మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్య, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండేది. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి నిధులను మంజూరు చేసి, పనులను చేపట్టారు. సమస్యలు తీరడంతో విద్యార్థులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి, కలెక్టర్ అశిష్‌సంగ్వాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక టిప్పర్ సీజ్

మాచారెడ్డి: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ టిప్పర్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ తెలిపారు. పాల్వంచ మండలం వాడి గ్రామ సమీపంలో శనివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంతో టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

కంకర తేలి.. అధ్వానంగా మారి..

- మద్నూర్‌లో సీసీ రోడ్ల దుస్థితి
- నాసిరకం పనులతో రెన్నెళ్లకే దెబ్బతిన్న వైనం



మద్నూర్ గాంధీచౌక్‌లో..



మద్నూర్ రథ్‌గల్లీలో కంకర తేలిన రోడ్డు

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలో రెన్నెళ్ల క్రితం వేసిన సీసీ రోడ్లు నాణ్యత లోపం కారణంగా కంకర తేలి అధ్వానంగా మారాయి. పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్వహించడం, అధికారుల పర్యవేక్షణ లోపంతో నాసిరకం రోడ్డు వేశారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై కంకర తేలడంతోపాటు గుంతలు పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రూ.50లక్షల నిధులు..

మద్నూర్‌లో 25 ఏళ్ల క్రితం వేసిన సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో నూతన సీసీ రోడ్ల కోసం గ్రామస్తులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావుకు విన్నవించగా వెంటనే స్పందించి, రూ.50లక్షల నిధులు మంజూరు చేశారు. పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ మండల కేంద్రంలోని రథ్‌గల్లీ, గాంధీచౌక్, అన్నబాహుసాతే చౌక్‌లో రెండు నెలల క్రితం సీసీ రోడ్లు నిర్మించారు. వర్షాకాలం ప్రారంభంలో ఇటీవల కురిసిన ఒక్క వర్షానికే రోడ్డు మొత్తం కంకర తేలడంతో ముందు ముందు రోడ్డు పరిస్థితి ఎలా ఉంటుందోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీటికన్న మట్టి రోడ్లే నయమని పలువురు వాపోతున్నారు. నాణ్యత లేని పనులు చేయడంతో ప్రజాధనం వృథా అవుతోందంటున్నారు. సీసీ రోడ్లు నిర్మించిన తర్వాత రెండు వైపులా మొరం పోయాల్సి ఉంటుంది. కానీ మద్నూర్‌లో నిర్మించిన సీసీ రోడ్లకు ఇప్పటి వరకు మొరం పోయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డు దిగి పైకి ఎక్కేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ రోడ్ల నిర్మాణాలు నాణ్యతగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, రోడ్డుకిరువైపులా మొరం పోయించాలని ప్రజలు కోరుతున్నారు.



అన్నబావుసాతే చౌక్‌లో..

ఇప్పడే కంకర తేలింది..



నిన్నమొన్ననే వేసిన సీసీ రోడ్డు పూర్తిగా కంకర తేలింది. ఎన్నో ఏళ్లకు కొత్త రోడ్డు అవుతుందని సంతోషించిన సంతోషం రెండు నెలల్లో ఆవిరైంది. పెద్ద సార్లు రోడ్డు వేసినంక చెక్ చెయ్యలే. వానకాలం మొద్దలైంది ఉన్న రోడ్డు కూడా కొట్టుకపోతది.

– శివకుమార్, మద్నూర్

మొరం వేయలేదు..



మద్నూర్‌లో ఇటీవల వేసిన సీసీ రోడ్డు కంకర తేలి భయంకరంగా మారింది. రోడ్డుకు రెండు సైడుల్లో మొరం కూడా వేయలేదు. సీసీ రోడ్డు పనులు సరిగ్గా చేయలేదు. రోడ్డు వేసినంక క్యూరింగ్ కూడా చేయకపోవడంతోనే ఖరాబ్ అయ్యింది.

– ప్రవీణ్, మద్నూర్

చర్యలు తీసుకుంటాం..

మద్నూర్‌లో సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని మా దృష్టికి వచ్చింది. సీసీ రోడ్డు నిర్మాణంలో పనులు సరిగ్గా చేపట్టకపోవడంతో కంకర తేలింది. ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని నివేదించాం. వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకొని మళ్లీ రోడ్డు వేయిస్తాం.

– అరుణ్, పీఆర్‌ఏఈ, మద్నూర్

రక్తదానం ప్రాణదానంతో సమానం



కామారెడ్డిలో బాలును సన్మానిస్తున్న జిల్లా న్యాయమూర్తి వరప్రసాద్



బాన్సువాడలో రక్తదానం చేస్తున్న యువకులు



బిచ్కుందలో రక్తదాన దాతలను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

కామారెడ్డి అర్బన్/బాన్సువాడ/బిచ్కుంద/దోమకొండ/కామారెడ్డి టౌన్/లింగంపేట: రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదాతల సమూహం సేవలు అభినందనీయమని జిల్లా జడ్జి సీహెచ్‌వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. జిల్లావ్యాప్తంగా శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కామారెడ్డిలోని ఆర్‌కే కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి పాల్గొని మాట్లాడారు. కామారెడ్డి రక్తదాతల సమూహం ప్రతినిధులు 17 సంవత్సరాలుగా సేవలు అందిస్తు ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయమన్నారు. ఉత్తమ రక్తదాతలకు పురస్కారాలను అందజేశారు. రక్తదాతల సమూహాన్ని ప్రారంభించిన ఎస్.బాలు, అధ్యక్షుడు జమీల్, ఉపాధ్యక్షుడు వెంకటరమణ, ఆర్‌కే కళాశాల సీఈఓ జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే బాన్సువాడ బ్లడ్‌బ్యాంక్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌ఎంవో సుజాత, పీఆర్‌వో ఆనంద్ ఉన్నారు. బిచ్కుంద రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కోలావార్ శివకుమార్ అత్యధిక సార్లు రక్తదానం చేసిన దాతలకు సన్మానం చేశారు. దోమకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో, లింగంపేటలోని జీవధాన్ అనాథాశ్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పండ్లను అందజేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.



దోమకొండలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు



లింగంపేటలో..



కామారెడ్డి జీజీహెచ్‌లో రక్తదానం చేస్తున్న దాతలు

సంక్షిప్తం

మాచాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని మాచాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు శనివారం తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నోముల ప్రవీణ్, జనరల్ సెక్రెటరీగా పద్మారావులతో పాటు మిగితా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతన కార్యవర్గానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిబాబా అభినందనలు తెలిపారు.

రైతు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): రైతుల నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఏవో ప్రజాపతి శనివారం సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రైతు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఆయా క్లస్టర్‌లకు సంబంధించిన ఏఈవోలు దృష్టి సారించి రైతు నమోదును పూర్తి చేయాలన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని భవానిపేట, కొండాపూర్, బాణాపూర్, బాలయంపల్లి, బోనాల్ గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాగౌడ్ పలువురికి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరత్ నాయక్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్, కోఆర్డినేటర్ సభ్యుడు ఎల్లమయ్య, నగేష్, సాయిరాం, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు

గాంధారి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో గత నెల రోజులుగా విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం కల్గుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజులో పలుమార్లు విద్యుత్ కోతలు ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటున్నారు. ట్రాన్స్‌కో సిబ్బందితో సంప్రదిస్తే ఏదో ఒక కారణం చెబుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

పోలీసు సిబ్బందికి సన్మానం



కామారెడ్డి అర్బన్: జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన ఇద్దరు పోలీసు అధికారులను సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి శనివారం సన్మానించి, ధన్యవాదాలు తెలిపారు. భిక్కనూర్ సీఐ సంపత్‌కుమార్, ఎస్ఐ అంజనేయులు జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు అందిస్తామన్నారు. గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ

భిక్కనూరు : కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఇటీవల అనారోగ్యానికి గురై, ఆస్పత్రిలో చికిత్స పొంది, ఇంటికి వచ్చారు. దీంతో మండలంలోని కాచాపూర్ బీఆర్‌ఎస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లోని గోవర్ధన్ నివాసానికి తరలి వెళ్లి, పరామర్శించారు. నాయకులు యాదగిరి, సుల్తానా, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, బాలకిషన్, సిద్దాగౌడ్, భాగ్య, జీవన్‌రెడ్డి, మురళి, మల్లారెడ్డి, నర్సింగ్ భూమయ్య, సిద్దిరాములు, తోట రాములు, దేవయ్య, రాజిరెడ్డి, శివరాములు తదితరులున్నారు.

నేడు ఇస్కాన్ కార్యక్రమం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డిలో ఇస్కాన్ ఆలయం నిర్మించడానికి ఆదివారం సాయంత్రం స్థానిక శ్రీకన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ కామారెడ్డి సెంటర్ ఇన్‌చార్జి వెంకటదాస్ ప్రభు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రణవానంద దాస్ హాజరై మనగుడి–మన ధర్మం –మన బాధ్యతపై ప్రవచనాలు చేస్తారన్నారు. అనంతరం అన్నప్రసాదం ఉంటుందని పేర్కొన్నారు.

సీఎంను కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

కామారెడ్డి టౌన్: ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం కోరినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

రామారెడ్డి: మండల కేంద్రంలో శనివారం పద్మశాలి శిక్షణ సమితి ఆధ్వర్యంలో పద్మశాలి విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు దోమల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సుప్పని రవి, శిక్షణ సమితి అధ్యక్షుడు ఎల్లగొండ సంతోష్, మెడికల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియామకం

ఎల్లారెడ్డి: మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షుడిగా మహ్మద్ యాసిన్ నియమితులైనట్లు కాంగ్రెస్ నాయకులు శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు యాసిన్ కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు సాయిబాబా తదితరులున్నారు.

విమాన ప్రమాద మృతులకు నివాళి



బాన్సువాడ రూరల్: గుజరాత్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతిచెందిన వారికి బోర్లం గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం యువకులు శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి, వారికి ఆత్మశాంతి కలగాలని ఆకాంక్షించారు. సంఘ ప్రతినిధులు నల్లోల్ల సాయిలు, మన్నె అనిల్, జీవన్, భాస్కర్, మమ్మాయి లక్ష్మణ్, సాయి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బీజేపీ నేతలు



బాన్సువాడ రూరల్: మండలంలోని పులిగుండు తండాలో శనివారం బీజేపీ నాయకులు సంకల్పసభను ఘనంగా నిర్వహించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా 11ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. బీజేపీ బాన్సువాడ రూరల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు సాయిబాబ, నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం



రెడ్డిపేటలో ఇళ్ల మధ్యలో ఉన్న పందుల షెడ్డు

పందుల షెడ్డు తొలగించాలి

రామారెడ్డి: మండలంలోని రెడ్డిపేట గ్రామంలో ఇళ్ల మధ్య పందుల షెడ్డు ఉండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పందుల వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి రోగాల పాలవుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలువురు అనారోగ్యానికి గురైనా అధికారులు స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివాసాల మధ్య ఉన్న పందుల షెడ్డును తొలగించాలి.

– శెట్టుపల్లి రాజశేఖర్, రెడ్డిపేట గ్రామం, రామారెడ్డి మండలం

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

కామారెడ్డి : 94942 60200
ఎల్లారెడ్డి : 97053 46576
బాన్సువాడ : 94402 11363
జుక్కల్ : 97053 46578

పొంచి ఉన్న ప్రమాదం



పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలంలోని బురుగుపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతోపాటు, మరోపక్క విద్యుత్ తీగలు కర్ర సహాయంతో ఏర్పాటు చేశారు. కానీ కర్ర విరిగి ఏదైన ప్రమాదం జరిగితే ఏంటి పరిస్థితి అని, ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



కామారెడ్డి రూరల్: మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఇటీవల కురిసిన గాలివానకు కరెంట్ స్తంభం ఒకపక్కకు వంగి ప్రమాదకరంగా మారింది. కామారెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ అన్నాల గంగయ్య ఇంటి సమీపంలో మూడు రోజుల క్రితం వీచిన గాలికి స్తంభం ఇంటిపై వంగి ప్రమాదకరంగా మారింది. సమస్యను ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వంగిన స్తంభాన్ని సరిచేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఆధ్యాత్మికం

శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ, పల్లకీసేవ నిర్వహించారు. భక్తులు రాజాగౌడ్,సిద్దిరాంరెడ్డి, శ్యాంరావు, సదాశివుడు, వెంకటరెడ్డి, సంగాగౌడ్, భాస్కర్‌రెడ్డి , రాంచందర్, గంగారాం పాల్గొన్నారు.

విఠల్–రుక్మిణి ఆలయంలో..



నస్రుల్లాబాద్: బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామంలోని విఠల్–రుక్మిణి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివార్లకు హైదరాబాద్‌కు చెందిన పమిడి ముక్కల పూజిత–లోకేశ్వరావు కుటుంబ సభ్యులు 8గ్రాముల బంగారు చెయిన్‌ను బహూకరించారు. ఆలయ కమిటీ సభ్యులు సాయిలు, ప్రజలు పాల్గొన్నారు.

సమాచారం..

రేపు భూంపల్లిలో రెవెన్యూ సదస్సు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని భూంపల్లి గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు అందుబాటులో ఉండి ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతుభరోసాకు దరఖాస్తులు చేసుకోవాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలో నూతనంగా పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈనెల 18లోగా రైతుభరోసా కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏవో ప్రజాపతిఒక ప్రకటనలో తెలిపారు. అలాగే బ్యాంక్ అకౌంట్ మార్చుకోవాలనుకునే రైతులు మార్చుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలో కొత్తగా పట్టాలు వచ్చిన రైతులు రైతుభరోసా కోసం దరఖాస్తులు చేసుకోవాలని తాడ్వాయి ఏఈవో శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రైతు బీమాకోసం కూడా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

ఓపెన్ డిగ్రీ ఫీజులు చెల్లించాలి

కామారెడ్డి అర్బన్: అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ 2, 4, 6వ సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలని కామారెడ్డి స్టడీ సెంటర్ సమన్వయకర్త ఏసుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.500 అపరాధ రుసుంతో ఈనెల 16వరకు చెల్లించడానికి అవకాశం ఉందని అన్నారు. మరిన్ని వివరాల కోసం కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సెంటర్‌లో సంప్రదించాలని సూచించారు.

మైనారిటీ గురుకులంలో ప్రవేశాలు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో 5, 6, 7, 8 తరగతుల్లో ప్రవేశానికి ఆసక్తిగల ముస్లిం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ గురుకుల పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందని, నాణ్యమైన భోజనం, వసతి సౌకర్యాలు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు 95331 56532 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్ల మార్పు

నస్రుల్లాబాద్: నస్రుల్లాబాద్ మండలం విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు మారాయని ఏఈ అరవింద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సబ్ స్టేషన్లు, విద్యుత్ అధికారులకు నూతన నంబర్లు కేటాయించామని, ప్రజలు గమనించగలరని ఆయన సూచించారు.

ఏఈ	-	8712482005
సబ్ ఇంజనీర్	-	8712482006
లైన్ ఇన్‌స్పెక్టర్	-	8712482001
లైన్‌మన్	-	8712482002
నస్రుల్లాబాద్ సబ్ స్టేషన్	-	8712482003
మిర్జాపూర్ సబ్ స్టేషన్	-	8712481998
సంగం సబ్ స్టేషన్	-	8712482004